
# జర్నలిస్టులకు విరాహత్ అలీ క్షమాపణ చెప్పాలి

## - తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి -టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్



హైదరాబాద్,మహానది న్యూస్, అక్టోబర్ 27:హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి సహచర జర్నలిస్టులను ఉద్దేశించి టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడువిరాహత్ అలీ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఒక జర్నలిస్టు యూనియన్ కు అధ్యక్షుడుగా ఉండి తోటి జర్నలిస్టులను"విషసర్పాలని, బుడ్డర్ ఖాన్ లని, కొన్ని జర్నలిస్టు సంఘాలను బుడ్డ సంఘాలు అంటూ కించపర్చడం, దూషించడం, తూలనాడడం సరైంది కాదని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు పేర్కొన్నారు. విషసర్పాలన్నీ ఏకమైనా తమను ఏమీ చేయలేకపోయాయంటూ సోషల్ మీడియాలో తెగ రెచ్చిపోయి పోస్టులు పెట్టడం జర్నలిస్టులను బాధించిందని అన్నారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల సందర్భంగా గెలుపు లక్ష్యంగా అందరూ అవగాహనతో లేదా కూటమిగా ఏర్పడి పోటీ చేయడం సర్వసాధారణం. అలాంటి పరిస్థితుల్లో ప్యానెల్ లోపోటీ చేసినా,స్వతంత్రంగా పోటీ చేసినా గెలుపు ఓటములు సహజమని, అంతమాత్రాన ఓడిపోయిన జర్నలిస్టులను ఉద్దేశించి విరాహత్ అలీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సహించరానిదని వారన్నారు. విరాహత్ అలీ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, సహచర జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ వల్ల జర్నలిస్టులకు ఒరిగిందేమిటో, జర్నలిస్టుల సంక్షేమానికి ఏం చేశారో చెప్పకుండా ఎన్నికల పేరుతో ఒక వర్గం, ఒక యూనియన్ పెత్తనంతో క్లబ్ ను తమ కబంధహస్తాల్లో పెట్టుకొని ఆటాడుతున్నారని ధ్వజమెత్తారు. మంచి వాతావరణంలో జరగాల్సిన ప్రెస్ క్లబ్ ఎన్నికలను గందరగోళం చేసి లక్షల రూపాయలు ఖర్చు పెట్టి రాజకీయం చేయడం, సభ్యులను తప్పుదోవ పట్టించడం బాధాకరమని అన్నారు. నిన్న జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు,అదేవిధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికల్లో పోటీ చేసి గట్టి పోటీ ఇచ్చిన అభ్యర్థులకు వారు అభినందనలు తెలిపారు. గెలుపొందిన నూతన కార్యవర్గం రాబోయే రెండేళ్లలో ఏ ఒక్క రాజకీయ పార్టీకి, యూనియన్ లకు తలొగ్గకుండా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమాని కృషి చేయాలని వారు కోరారు.

# న్యాయం కోసం పోరాటం




బయ్యారం,మహనది న్యూస్,అక్టోబర్ 27: బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి పై సెప్టెంబర్ 21వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు బయ్యారం బస్టాండ్ సెంటర్ డీసీసీ బ్యాంకు ముందు నన్నుషిఫ్ట్ డిజైర్ బండి తెచ్చికొంతమంది వ్యక్తులు కిడ్నాప్ చేసి హత్య చేసే ప్రయత్నం చేసే ప్రయత్నం విఫలం అయ్యి చివరికి భౌతిక దాడి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి సంభందించినవిషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. అదే రోజు రాత్రి సాక్షాలు, ఆధారాలతో, 11-00 గంటలకు ఐదుగురు వ్యక్తులపై కిడ్నాప్,హత్య, యత్నం కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ కాపీ ఇవ్వడం జరిగిందన్నారు. నేటికీ కూడా సదరు వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని,హత్యకు ఉపయోగించిన వాహనాన్నీ కూడా, సీజ్ చెయ్యలేదని అన్నారు,ఇప్పటి వరకు ఆయనకు ఎలాంటి సమాధానం పోలీస్ వారు ఇవ్వడం లేదని, కేసును నీరు గార్చే ప్రయత్ననాన్ని నిరసిస్తూ బయ్యారం బస్టాండ్ సెంటర్ లో డా. బా బా, సాహెబ్ అంబేత్కర్ విగ్రహం ముందు రిలే నిరసన దీక్ష కార్యక్రమం తల పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

**చట్టం పరిధిలో అందరూ సమానం కాదా?**

దాడి జరిగి ఇన్ని రోజులు అవుతున్న నిందితులను అరెస్ట్ చేయకుండా కప్రయత్నం ఎందుకు చేస్తున్నారు?ఈ విదంగా చేస్తే చట్టం పై సామాన్యులకు నమ్మకం పోతుందని అన్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాదు..అందరికీ సమానవే. తప్పు చేసినప్పుడు శిక్ష అనుభవవించాల్సిందే అన్ని సెక్షన్లు దాగున్నాయి అందులో వాళ్లకి కావాల్సింది నిజ నిజాలు మాత్రమే...చట్టాలు, న్యాయలు ఉన్నాయి.వాటి మీద నమ్మకాలు వమ్ము కావని ధీమా వ్యక్తం చేశారు.ఈ రోజు కాకపోయినా రేపు నువ్వు దోషి వే చట్టం దృష్టిలో...ఎన్నో కేసులను పరిష్కారిస్తారని,ఎన్నో కేసులకు సమాధానం దొరుకుతుందని...ప్రతి ఒక్కరి కీ చట్ట వ్యవస్థ మీద విలువలతో కూడిన నమ్మకాలు ఉంటాయని అన్నారు.వంద మంది దోషులకు శిక్ష పడిన ఓ నిర్దోషి శిక్ష పడొద్దు అదే చట్టం న్యాయ దేవత కళ్ళకు గంతలు కట్టుకున్నాచివరకు గెలిచేది న్యాయం మాత్రమే అన్నారు. ధర్మమే...సత్యమేవ జయతే అని అన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం





మణుగూరు, మహానది న్యూస్, అక్టోబర్ 27:పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎక్కువగా దూర ప్రాంతాల నుండి రాకపోకలు చేస్తూ చదువుకుంటున్నారని, ఉదయం తొందరగా బయలుదేరడం వల్ల భోజనం తెచ్చుకోవడం సాధ్యంకాక మధ్యాహ్నం ఆకలితో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితి కారణంగా కొంతమంది విద్యార్థులు మధ్యలో ఇంటికి వెళ్లిపోవడం, హాజరు శాతం తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. విద్యార్థుల ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో ప్రతిభ కనబరచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విశేష ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నోడల్ అధికారి – భద్రాద్రి కొత్తగూడెం, ఎండి ఖుర్షీద్ అహ్మద్ సహాధ్యక్షుడు – భద్రాద్రి కొత్తగూడెం, హరి బాబు చార్టెడ్ అధ్యక్షుడు లయన్స్ క్లబ్ మణుగూరు, ముత్యం శెట్టి నాగేశ్వరరావు జోన్ చైర్మన్, బి సురేష్ అధ్యక్షుడు లయన్స్ క్లబ్ మణుగూరు విజన్, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, యూత్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, 14వ టైర్ అధ్యక్షుడు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

## -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు-ఎంపీడీఓ కు వినతిపత్రం



నర్సాపూర్, మహానది న్యూస్, అక్టోబర్ 27: గ్రామపంచాయతీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ మధులతకు కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికు లు చాలి చాలని జీతాలు వచ్చిన, వచ్చే జీతం సమయానికి రాకున్నా విధులు నిర్వహిస్తున్నారన్నారు.కార్మికులకు కనీస సౌకర్యాలు బెల్లం, నూనె, సబ్బులు, మాస్క్, గ్లౌజ్ వంటివి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచి పదవికాలం అయిపోయిన తర్వాత ఏ ఒక్క కార్మికుడికి యూనిఫామ్ ఇవ్వలేదని, ఉన్న పాతవి చినిగిపోయిన వాటిని వేసుకొని పనులు చేస్తున్నారని గుర్తుచేశారు. వెంటనే యూనిఫామ్, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్మికులు చంద్రయ్య, సత్యనారాయణ, బీక్షపతి, నర్సింలు, దుర్గయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యు డైస్ డేటా అప్డేట్ బాధ్యత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులదే

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






భద్రాద్రి కొత్తగూడెం, మహనది, అక్టోబర్ 27:జిల్లాలోని అన్ని పాఠశాలల యు డైస్ ప్లస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్) 2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రొఫైల్ అప్డేషన్‌ను ఈ నెల 31లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

జిల్లా విద్యా శిక్షణా కేంద్రం, ఆనందఖనిలో నిర్వహించిన స్వచ్ఛ, హరిత పాఠశాల రేటింగ్స్, యు డైస్ ప్లస్ 2025-26 శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పాఠశాల యొక్క యు డైస్ వివరాలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సక్రమంగా అప్డేట్ చేయించాల్సిన బాధ్యత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులదేనని స్పష్టం చేశారు.యు డైస్ రిపోర్టులు సక్రమంగా నమోదు చేయకపోతే జిల్లా పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ) ర్యాంక్ తగ్గిపోతుందని హెచ్చరించారు. పాఠశాలల్లో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి సదుపాయాలను సరిచూసి సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. సదుపాయాలు లేని పాఠశాలలు తక్షణమే సంబంధిత సేవల కోసం దరఖాస్తు చేసి, వాటిని యు డైస్ లో అప్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. మరుగుదొడ్లు మంజూరైన పాఠశాలల్లో నిర్మాణం జరుగుతున్న దశలో ఉన్నట్లుగా వివరాలు అప్‌లోడ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని సీఆర్‌పీలు నిరంతరం మానిటర్ చేస్తూ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లకు తెలియజే యాలని చెప్పారు. ఎఫ్ఆర్ఎస్ బాధ్యత కూడా కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, సీఆర్‌పీలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.జిల్లా విద్యాధికారి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ, స్వచ్ఛ, హరిత పాఠశాలల ఎంపికలో భాగంగా 4, 5 స్టార్ రేటింగ్ పొందిన 486 పాఠశాలలను గుర్తించి, వాటిని 90మంది కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు కేటాయించినట్లు తెలిపారు. వారు ఈ నెల 31లోగా మూల్యాంకనం పూర్తి చేసి, స్వచ్ఛ హరిత పాఠశాల రేటింగ్స్ వెబ్‌సైట్ లో వివరాలు అప్‌లోడ్ చేయాలని సూచించారు.

జిల్లా ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ, మూల్యాంకనం అనంతరం జిల్లా స్థాయిలో ఎనిమిది పాఠశాలలను ఎంపిక చేసి అవార్డులు అందజేస్తామని తెలిపారు. యు డైస్ ప్లస్ మరియు స్వచ్ఛ,హరిత పాఠశాల రేటింగ్స్ లను అనుసంధానం చేసి పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, సతీష్ కుమార్, నాగరాజ శేఖర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ సంపత్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి కరకట్టల్లో పరిశుభ్రతకు అందరూ బాధ్యత వహించాలి

## -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్





భద్రాచలం, మహానది న్యూస్, అక్టోబర్ 27: భద్రాచలంలో కొలువై ఉన్న సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా చేరుకుంటూ గోదావరిలో కుటుంబ సభ్యులతో కలిసి స్నానం చేసి దేవుని దర్శించుకుంటారు. అందువల్ల కరకట్ట ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడడం అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరి బాధ్యతగా ఉండాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు.సోమవారం గోదావరి కరకట్ట ప్రాంతంలో సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్ఠ, రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులు కలిసి నిర్వహించిన ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించారు. అనంతరం మాట్లాడుతూ, భక్తులు స్నానం అనంతరం ప్లాస్టిక్ సంచులు లేదా ఇతర వ్యర్థ పదార్థాలను కరకట్ట ప్రాంతాల్లో పడేయకుండా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గతంలో చెత్తను ఇష్టం వచ్చినట్టు కరకట్ట ప్రాంతాల్లో పడేయడం వలన మంటలు చెలరేగి పొగలు కమ్ముకోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు గుర్తుచేశారు. ఇకపై అలాంటి ఘటనలు జరగకుండా కరకట్ట ప్రాంతాల్లో ప్లాస్టిక్ లేదా ఇతర వ్యర్థాలు వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందిని కాపలా ఉంచేలా దేవస్థాన ఈవోకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.పట్టణంలో సేకరించిన చెత్తను కొత్తగా నిర్మించిన డంపింగ్ యార్డులో మాత్రమే వేయాలని, కరకట్ట పక్కన చెత్త పడేయడం వలన దోమలు వ్యాప్తి చెంది ప్రజలు వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పంచాయతీ సిబ్బందికి సహకరించి తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా ఇంటి వద్దకు వచ్చే ట్రాక్టర్‌లలో మాత్రమే వేయాలని సూచించారు.గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతి వార్డు ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలన్న బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. భద్రాచలం ప్రజలు, భక్తులు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగామానుకొని పట్టణాన్ని పచ్చదనం, పరిశుభ్రత వెల్లివిరిసేలా సుందరంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, గ్రామపంచాయతీ ఇఓ శ్రీనివాస్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాక్స్ పరిధిలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం

## -జిల్లా ఉద్యాన శాఖ అధికారి



భద్రాద్రి కొత్తగూడెం, మహానది న్యూస్, అక్టోబర్ 27:జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ప్యాక్స్ సీఈఓలతో పాటు ఆయిల్ పామ్ అధికారులు, సిబ్బందితో జిల్లా డీసీఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయిల్ పామ్ పంట యొక్క అవసరాలు, ప్రయోజనాలు, రైతులకు అందించే సబ్సిడీ వివరాలపై విస్తృతంగా చర్చించబడింది. ప్యాక్స్ పరిధిలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగును లక్ష్యంగా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు రైతులను ప్రోత్సహిస్తూ, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. సబ్సిడీలను సమయానుకూలంగా అందించి, రైతులు ఎక్కువగా ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జంగ కిషోర్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ. శ్రీనివాస్, ఆయిల్ ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ రాధాకృష్ణ, గోద్రెజ్ డివిజనల్ ఆఫీసర్ రామకృష్ణ, ఉద్యాన శాఖ అధికారులు, ఆయిల్ పామ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 15 నెలల్లో ఏడు ప్లాంట్లు.. కంపెనీలను ఆకర్షిస్తున్న జిల్లా..

కర్నూలు ,: ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే గత 15 నెలల కాలంలో ఏపీలో 12 వేలకోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థ ముందుకు వచ్చాయి. తాజాగా కర్నూలు జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.1700 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోనే ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు కానుండటం విశేషం.ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గత 15 నెలల కాలంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించింది.

